ఈ వారం శృంగారకథ

# కాబోయే శ్రీమతి

## ఇ.టి. రామారావు

చేతిలో పాలగ్లాసు, ఆ పాల రంగుతో పోటీ పడుతున్న తెల్లని చీర, జాకెట్టు, తల నిండా మల్లెపూలు ధరించిన పరిమళ గదిలోకి ప్రవేశించింది.

అందంగా అలంకరించిన మంచం మీద కూర్చుని వున్న రాంబాబు ఆమెను చూసి ముగ్ధుడయ్యాడు.

"ఎంత అందంగా వుంది! ఆనాడు పెళ్ళి చూపుల్లో చూసిన దానికంటే ఈ రోజు ఇంకా అందంగా, ఆకర్షణీయంగా వుంది. పరిమళను భార్యగా పొందటం తను చేసుకున్న అదృష్టం!" అనుకుంటూ లేచి ఆమె దగ్గరకు నడిచాడు రాంబాబు.

పరిమళ సిగ్గుల మొగ్గ అయింది. తెల్లని పంచె, లాల్చీతో తనకు అతి దగ్గరగా నిలబడిన అతని ముఖంలోకి చూస్తూ, పాల గ్లాసు పట్టుకున్న చేతిని ముందుకు పెట్టి, "పాలు... పాలు తీసుకోండి" అన్నది.

రాంబాబు సిగ్గుతో ఎర్రబడిన ఆమె ముఖాన్ని చూస్తూ, "చదువుకొని వుద్యోగం చేస్తున్నా ఈ విషయం దగ్గరకి వచ్చేసరికి ఆడవాళ్ళు ఎంతగా సిగ్గుల మొగ్గ అయిపోతారో!" అనుకుని నవ్వుకున్నాడు. ఒక చేత్తో పాల గ్లాసును అందుకుంటూ మరొక చేతిని ఆమె భుజంపై వేశాడు. తనువంతా ఝల్లుమంది పరిమళకు. తల క్రిందకు వాల్చేసింది.

పాలగ్లాసును టేబిల్ మీద పెట్టి రెండో చేతిని కూడ ఆమె భుజాల చుట్టూ వేసి దగ్గరకు లాక్కున్నాడు రాంబాబు. ఒకరి ఒళ్ళు మరొకరికి తగులుతూ వుంది. సిగ్గుతో తలెత్తి అతని కళ్ళల్లోకి ఒకసారి చూసి మళ్ళీ తలదించుకుని నేల చూపులు చూస్తూ నిలుచుంది పరిమళ!

"ఆడవాళ్ళకు సిగ్గు కొత్త అందాలని ఇస్తుందని ఎవరన్నారో కాని అది అక్షరాలా నిజమని [illegible] రుజువు చేస్తున్నావు" అన్నాడు నవ్వుతూ రాంబాబు. ఆమె భుజం చుట్టూ అతని చేతులు మరింత గట్టిగా బిగుసుకుంటున్నాయి.

"అబ్బ! నొప్పి!" అన్నది పరిమళ మెల్లగా.

"ఈ మాత్రానికేనా? అంత సుకుమారమైతే రాత్రంతా నీతో వేగటం నాకు చాలా కష్టమే మరి!" ఒక చేత్తో ఆమె ముఖాన్ని పైకెత్తి కళ్ళల్లోకి చూస్తూ చిలిపిగా అన్నాడు రాంబాబు. ఆ మాటలతో పరిమళ నరాలు జివ్వుమన్నాయి. ఏదో తెలియని తన్మయత్వం మనసులో ప్రవేశించింది.

"పోండి! ఏమిటా మాటలు?" అతి కష్టంమీద గొంతు పెగుల్చుకొని అన్నది.

"అమ్మయ్య! మాటలు రావేమోననుకున్నాను. ఫర్వాలేదు" అంటూ ఆమెను మంచం దగ్గరకు నడిపించుకుంటూ వెళ్ళాడు. ఆమెను మంచం మీద కూర్చోబెట్టి ఆమె ప్రక్కనే కూర్చున్నాడు రాంబాబు.

"ఈ పెద్ద వాళ్ళకి మరీ బుద్ధి లేకుండా పోతున్నది. లేకుంటే ఇప్పుడా నిన్ను గదిలోకి పంపించటం? పదకొండు కావస్తూ వుంది. సగం రాత్రి వేస్ట్!" చేతి గడియారం చూసుకుంటూ నిసుగ్గా అన్నాడు రాంబాబు.

పరిమళ ఫక్కున నవ్వింది. ఆమె అందం ద్విగుణీకృతం అయినట్లు అనిపించింది రాంబాబుకి. మనసు నిగ్రహించుకోలేక ఆమె భుజాల చుట్టూ చేతులు వేసి దగ్గరకు లాక్కున్నాడు.

"మరి ముహూర్తం అదీ చూడొద్దా?" అతని గుండెలకు హత్తుకుంటూ గుసగుస లాడింది పరిమళ.

"ముహూర్తం చూడటం ఎందుకో?" ఆమె తలలోని మల్లెపూల వాసనని ఆస్వాదిస్తూ అడిగాడు రాంబాబు.

"సంవత్సరం తిరక్కుండానే పండంటి కొడుకును కనాలని!" చటుక్కున అనేసి నాలిక కరుచుకుంది పరిమళ.

"అమ్మో! చాలా పెద్ద పథకం మీదే వచ్చినట్టున్నావే!" కొంటెగా అంటూ రెండు చేతులతో ఆమె ముఖాన్ని దగ్గరకు తీసుకున్నాడు. తెల్లని గుండ్రని ముఖంలో ఎర్రగా మెరుస్తున్న ఆమె పెదాలను చూసి తమకంతో రాంబాబు మనసు, తనువు ప్రకంపించాయి. ఆత్రంగా తన ముఖాన్ని ఆమె ముఖం దగ్గరకు చేర్చాడు.

పరిమళ కన్నులు అరమోడ్పులైనాయి.

"లైటు... లైటు!" అస్పష్టంగా గొణికింది.

రాంబాబు లేచి లైట్ స్విచ్ ఆఫ్ చేసి మంచం దగ్గరికి నడిచాడు. మంచం మీద ఆమె ప్రక్కనే పడుకొని ఆమెను దగ్గరకు లాక్కున్నాడు. బల్లిలా అతన్ని అల్లుకుపోయింది పరిమళ. ఆమె వక్షోజాల మెత్తదనం అతని గుండెలను హత్తుతూ అతని శరీరాన్ని వింత అనుభూతితో ముంచెత్త సాగింది. ఇక నిగ్రహించుకోవడం సాధ్యం కాదన్నట్లు ఆమెను ఆక్రమించుకోవడానికి సిద్ధపడ్డాడు.

★ ★ ★ ● ● ● ★ ●

తలుపులు దబదబా బాదుతున్న శబ్దం చెవిన పడగానే నిద్ర మేల్కొన్నాడు రాంబాబు. మంచం మీద తన ప్రక్కనే చూశాడు. పరిమళ లేదు. తనొక్కడే!

"ఎంత మంచికల! ఎంత మధురంగా వుంది. మంచి సమయంలో వచ్చి కలను భగ్నం చేసిది ఎవరా" అనుకుని విసుక్కుంటూ వెళ్ళి తలుపు తీశాడు.

ఎదురుగా మోహనరావు! తన కొలీగ్!

"ఏమిటోయ్ రాంబాబూ! ఆఫీసుకి శెలవు పెట్టి రూంలో కూర్చుని పగటి కలలు కంటున్నావా లేక కాబోయే శ్రీమతితో వూహాలోకాల్లో డ్యూయెట్లు పాడుతున్నావా!" అంటూ లోనికి ప్రవేశించాడు మోహనరావు.

రాంబాబు సమాధానం చెప్పలేదు. నవ్వి ఊరుకున్నాడు.


"నీకు ఉత్తరం వచ్చిందోయ్! ఫ్రం అడ్రసు చూస్తే మీ నాన్న గారి దగ్గరినుండి అని గ్రహించి ఏదైనా అర్జంటు విషయం కాబోలని వూహించి తీసుకొచ్చాను" అంటూ ఇన్‌ల్యాండ్ లెటర్ రాంబాబు చేతికి అందించాడు.

రాంబాబు వుత్తరం చించి చదవసాగాడు. మోహన రావు రాంబాబు ముఖంలోకి చూస్తూ కూర్చున్నాడు. ఉత్తరం చదవటం పూర్తి చేసిన రాంబాబు ముఖం తెల్లగా పాలిపోయింది.

"ఏముందోయ్ అందులో? అంత నీరస పడిపోయావు?" ప్రశ్నించాడు మోహనరావు.

"పరిమళ వాళ్ళ నానమ్మ చనిపోయిందట. ఆ కారణంగా వచ్చే నెలలో జరగవలసిన మా వివాహం ఒక ఏడాది పాటు వాయిదా వేసుకున్నారట!" దిగులుగా చెప్పాడు రాంబాబు.

రాంబాబు దిగులుకి కారణం లేకపోలేదు. పై నెలలో అతడి వివాహం పరిమళతో నిశ్చయమ యింది. పరిమళ కుందనపు బొమ్మలా, అందానికి నిర్వచనంలా వుంటుం



ది. ఆ అందాల సుందరి పొందులో స్వర్గ సుఖాలు ఎంత త్వరగా చవి చూద్దామా అని తహతహ లాడుతున్న రాంబాబుకి ఈ వార్త నిరాశ, నిస్పృహ కలిగించటంలో ఆశ్చర్యం ఏముంది!

రాంబాబుకి ధైర్యం చెప్పటం మిత్రుడిగా తన ధర్మం అని తలపోశాడు మోహనరావు.

"దిగులు చెందకు బ్రదర్! అంతా మన మంచికే అని సరిపెట్టుకో!" అన్నాడు.

"ఏడిసినట్టుంది నీ సలహా! పెళ్లి సంవత్సరం పాటు వాయిదా పడిందని నేను వాపోతుంటే అంతా మన మంచికే అని సరిపెట్టుకోమంటావే?" అసహనంగా ప్రశ్నించాడు రాంబాబు రూంలో అటూ ఇటూ తిరుగుతూ.

"మరీ అంత కాలిగాలిన పిల్లిలాగ, నిప్పుతొక్కిన కోతిలాగా గంతులొద్దు బ్రదర్! పెళ్లి సంవత్సరం పాటు వాయిదా పడిందని తల్లడిల్లి పోతున్నావు కాని ఈ సంవత్సరం రోజులు నీ కాబోయే శ్రీమతితో ఎంచక్కా లైఫ్ ఎంజాయ్ చేయవచ్చనే ఆలోచన నీలో బొత్తిగా లేదు!" అన్నాడు మోహనరావు.

అర్థం కానట్లు మిత్రుడి వంక చూశాడు రాంబాబు!

"నీకు కాబోయే శ్రీమతి పరిమళ వుద్యోగం చేస్తూ ఈ వూళ్లోనే వుంటున్నది కదా! అంతకంటే అదృష్టం ఏముంది చెప్పు! ఈ సంవత్సరం రోజులు ఆవిడతో ఆనందంగా షికార్లు చేస్తూ, స్వీట్ నథింగ్స్ చెప్పుకుంటూ పార్కుల్లో, సినిమా హాల్లో కలుసుకుంటూ లైఫ్‌ని ఎంతగానో ఎంజాయ్ చేయవచ్చు. పెళ్లికి ముందు ఒకరినొకరు అర్థం చేసుకోవటానికి, ఒకరి అభిరుచులు మరొకరు తెలుసుకొని సర్దుకుని పోవడానికీ ఈ సంవత్సరం కాలం నీకెంతో సహకరిస్తుంది. పెద్దలు కుదిర్చిన వివాహమే అయినప్పటికీ, ఈ స్నేహం మూలంగా ప్రేమించి పెళ్లి చేసుకున్నటువంటి మధురమైన ఫీలింగ్ నీ జీవితాంతం వుంటుంది?" మోహన

రావు చెప్పటం ఆపి రాంబాబు వంక చూశాడు.

రాంబాబు మంత్ర ముగ్ధుడిలా మోహనరావుని చూస్తూ అతను చెప్పేది శ్రద్ధగా ఆలకిస్తున్నాడు. తన మాటలు మిత్రుడిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయని గ్రహించిన మోహనరావు మళ్లీ తన వాగ్ధాటిని కొనసాగించాడు.

"అసలు నీ అంత అదృష్టవంతుడు మరొకడు లేడని నా నమ్మకం. కాబోయే శ్రీమతితో సంవత్సరం పాటు ఖుషీగా గడిపి ఆ తర్వాత పెళ్ళి చేసుకునే అదృష్టం ఎంతమందికి వస్తుంది చెప్పు! ఇలాంటి అపురూప వరం లభించినందుకు ఆనందంతో ఎగిరి గంతెయ్యక ముఖం మాడ్చుకొని కూర్చోవటం నాకు నచ్చలేదోయ్!" తేల్చి చెప్పేశాడు మోహనరావు.

"నేనింత దూరం ఆలోచించలేదు బ్రదర్! పెళ్లి పోస్ట్ పోన్ అయిందనగానే నా నడుం విరిగినట్లు ఫీలింగు కలిగింది. ఇప్పుడు నువ్వు ఆ అవకాశాన్ని ఎలా వినియోగించుకోవచ్చో చెబుతూ వుంటే చాలా త్రిల్లింగ్‌గా వుంది. అది సరే! ఇంతకీ నాతో కలిసి మెలిసి తిరగడానికి ఆ అమ్మాయి ఒప్పుకోవాలి గదా! నేనిలాంటి

అభిప్రాయాలతో వున్నాని పసిగడితే నన్నో జులాయి వెధవ క్రింద జమకట్టి పెద్దవాళ్లతో చెబుతుందో ఏమో!" అనుమానం వ్యక్తం చేశాడు రాంబాబు.

మోహనరావు మిత్రుడి భుజం తట్టి ధైర్యం చెప్పసాగాడు.

"ఇలాంటి పనికి మాలిన అనుమానాలు పెట్టుకోకు ఆ అమ్మాయి నీ సరదాలను, సంతోషాలను ఎంత మాత్రం కాదనదు. మీ ఇద్దరిదీ అన్నీ సెటిలైపోయిన సంబంధమే! కాకుంటే మధ్యలో చిన్న అవాంతరం. కాబోయే భర్తను చిన్న బుచ్చాలని, అతని సరదాలను కాదనాలని ఏ ఆడపిల్లా అనుకోదు. ప్రొసీడ్!" చెప్పాడు.

"అంతేనంటావా?" కాస్త మెత్తబడ్డాడు రాంబాబు.

"ముమ్మాటికీ అంతే బ్రదర్! కావాలంటే ఇప్పుడే నీ కాబోయే శ్రీమతికి ఒక ఫోన్ కొట్టు. వాళ్ల నాయనమ్మ చావుకి సానుభూతి తెలిపినట్లుగా వుంటుంది. నీ పరిచయం వృద్ధి చేసుకోవటానికి దారి సిద్ధం చేసుకున్నట్లుగా కూడా వుంటుంది. పద" అంటూ తొందర చేశాడు మోహనరావు.

రాంబాబు హడావుడిగా తయారయి డ్రస్సు మార్చుకున్నాడు. రూం తాళం వేసి మోహనరావుతో సహా ఆ వీధి చివర్లో వున్న పబ్లిక్ టెలిఫోన్ బూత్ దగ్గరకి నడిచాడు.

రాంబాబుకి కాబోయే శ్రీమతి పరిమళ వర్కింగ్ వుమెన్స్ హాస్టల్లో వుంటున్నది. నంబర్ డయల్ చేశాడు రాంబాబు. అట్నుంచి "హల్లో!" అని ఆడగొంతు వినిపించగానే [illegible] వేశాడు.

"హలో! దేవిగారు కావాలండీ!" చెప్పాడు రాంబాబు.

"ఏ దేవి కావాలి స్వామీ? శ్రీదేవి, దేవశ్రీ, దేవిక, సంధ్యాదేవి, సరస్వతీ దేవి వీళ్లలో ఏదేవి అడుగుతున్నారు మీరు?" అవతలి నుండి కొంటెగా అడగటంతో గతుక్కుమన్నాడు రాంబాబు.

"ఆడపిల్లలు మరీ అడ్వాన్స్ అయిపోతున్నారు" అనుకున్నాడు మనసులో.

"పరిమళా దేవిగారు కావాలండీ! ఇన్‌కంటాక్స్ ఆఫీసులో స్టెనో." ఎందుకైనా మంచిదని పూర్తి వివరాలు చెప్పాడు.

"లైన్లో వుండండి పిలుస్తాను" రిసీవర్ క్రింద పెట్టిన శబ్దం.

రాంబాబు వూపిరి బిగబట్టి రిసీవర్ చెవికి గట్టిగా ఆనించుకొని నిలబడ్డాడు తన కాబోయే శ్రీమతి గొంతుకోసం.

"హలో! పరిమళ స్పీకింగ్! ఎవరు మాట్లాడేది?" రెండు క్షణాల తర్వాత అవతలి నుండి వినిపించింది. మృదు మంజుల వీణానాద తరంగాలు అలవోకగా స్పృశించినట్లు ఫీలయి తన్మయత్వంలో పడి బదులు పలకటం మర్చిపోయాడు రాంబాబు.

"ఎవరిది? మాట్లాడరేం?" పరిమళ అవతలి వైపునుండి రెట్టించి అడగడంతో ఈ లోకంలోకి వచ్చాడు రాంబాబు.

"నేను... నేనండీ! రాంబాబుని!" కంగారుగా చెప్పాడు.



## అలా జరుగుతుంది

నాలా వయసులో ఉండి ఖరీదైన కొత్త కారు డ్రయివ్ చేసుకుంటూ వెళ్తుంటే చూసేవాళ్ళు వీడెక్కడో కారుని కొట్టుకొచ్చాడు అన్నట్టు చూస్తారు. పోలీసులయితే ఆపి మరీ అడుగుతారు. అప్పటికి నన్ను పోల్చుకుని వాళ్ళే నా ఆటోగ్రాఫ్ అడుగుతారు అంటూ చెబుతున్నాడు నల్లజాతి సూపర్‌హీరో ఎడ్డీమర్ఫీ.

అవతలి వైపు ఒక్క క్షణం నిశ్శబ్దం!

"మీరా?" క్షణం తరువాత వినిపించింది పరిమళ గొంతు.

"అవునండి నేనే!" మీ నానమ్మ గారు పోయారట కదా! సారీ అండీ. ఈ మాటలు చెప్పాలనే ఫోన్ చేశాను.." అన్నాడు.

"అవును. నిన్ననే వూర్నుండి తిరిగొచ్చాను" అన్నది పరిమళ.

"ఆ తర్వాత ఇంకేం మాట్లాడాలో తోచలేదు రాంబాబుకి. మోహనరావు వంక చూశాడు.

"ఉత్తరం సంగతి చెప్పు!" మెల్లగా సైగ చేశాడు మోహనరావు.

"మా నాన్నగారి దగ్గర నుండి ఈరోజే వుత్తరం వచ్చిందండీ!" అన్నాడు.

"అలాగా! ఏదైనా విశేషమా అంత పనిగట్టుకొని చెపుతున్నారు?" అడిగింది పరిమళ. ఆమె కంఠంలో చిలిపి తనం తొణికిస లాడుతూ వుంది.

"విశేషం కాదు గానండీ కాస్తంత విషాదమే! మన పెళ్లి ఓ సంవత్సరం పాటు వాయిదా వేశారట గదా! మీకు తెలుసా?" రాంబాబు కంఠం దిగులుగా పలికింది.

అవతలి వైపు నుంచి సన్నగా నవ్విన శబ్దం వినిపించింది రాంబాబు చెవులకి!

"ఎంత మనోహరంగా వుంది ఆ నవ్వు!" అనుకున్నాడు మనసులో. ఆ మాట పరిమళతో చెప్పాలని అనిపించింది కానీ మరీ ఎక్కువ చనువు తీసుకుంటున్నట్లు భావిస్తుందేమో అనిపించి ఆ ప్రయత్నం మానుకున్నాడు.

"అంత విషాదం అనిపించిందా ఆ వార్త!" కొంటెగా అడిగింది పరిమళ.

మళ్లీ తనే అన్నది, "కొంపదీసి మజ్నూలాగానో, దేవదాసు లాగానో తయారవరు కదా ఈ సంవత్సరం రోజుల్లో?" పకపకా నవ్వింది.

ఆ నవ్వుతో రాంబాబులో ధైర్యం చోటు చేసుకుంది.

"అంతటి పరిస్థితి మీరు కల్పించరనే నా నమ్మకం. మన మధ్య దూరాన్ని తగ్గించటానికి ఈ ఫోన్లు వున్నాయి. మనం వుంటున్నది ఒకే వూళ్లోనే కదా! అప్పుడప్పుడూ కలుసుకుంటూ వుంటే సంవత్సరం రోజులు ఎంతలో గడిచిపోతాయి చెప్పండి. రేపు ఆఫీసు వదలిలాక మా రూమ్‌కి రాకూడదూ! కాసేపు కబుర్లు చెప్పుకోవచ్చు. పైగా మనం ఒకరినొకరు చూసుకున్నట్లుగా వుంటుంది" చొరవగా అన్నాడు రాంబాబు.

పరిమళ కిలకిలా నవ్వింది.

"పెళ్లి చూపుల్లో మనం ఒకరినొకరు చూసుకుని ఇష్టపడిన తర్వాతనే గదా పెద్దలు ముహూర్తాలు పెట్టుకున్నారు. మళ్లీ ఇప్పుడు చూసుకోవలసిన అవసరం ఏముందబ్బా!" అమాయకంగా, చిలిపిగా అడిగింది పరిమళ.

రాంబాబుకి ఏం మాట్లాడాలో తోచక బుర్రగోక్కున్నాడు.

పరిమళ మళ్లీ తనే మాట్లాడింది.

"అయినా నేనుండేది హాస్టల్లో అని మర్చిపోతున్నారు. ఇక్కడ రూల్స్ చాలా కఠినం. ఒక్క ఆదివారం రోజే మాకు పర్మిషన్" అన్నది.

ఆ మాటతో ఏనుగెక్కినంత సంబరం కలిగింది రాంబాబుకి.

"అయితే ఎల్లుండి ఆదివారం కలుద్దాం. ఏదైనా సినిమా చూసి, కాసేపు పార్కుకెళ్లి సరదాగా తిరిగి రావచ్చు!" గబగబా అన్నాడు.

"చాలా ఆశలున్నాయే అబ్బాయి గారికి" గలగలా నవ్వుతూ అన్నది పరిమళ.


"ఈ అబ్బాయి గారి ఆశలను అమ్మాయిగారు కాదనకూడదు మరి. ఆదివారం ఉదయం తొమ్మిదింటికి సూపర్ మార్కెట్ దగ్గర మీ కోసం ఎదురు చూస్తుంటాను" అని ప్రక్కకు తిరిగి చూశాడు రాంబాబు. మోహనరావు లేడు తన దరిదాపుల్లో. దూరంగా వెళ్లి నిలుచుని సిగరెట్టు కాలుస్తున్నాడు. ఫోన్ కోసం నిరీక్షిస్తున్న ఐదారు మంది రాంబాబుని కోపంగా మిర్రిమిర్రి చూస్తున్నారు.

"సరేనండీ! వుంటాను మరి!" అంటూ ఫోన్ పెట్టబోయాడు.

"ఒక్కమాట!"పరిమళ గొంతు వినిపించింది.

"కాబోయే శ్రీమతిని! అండీ, మీరూ అంటూ పిలవడం ఈ క్షణం నుండీ మానేస్తానంటేనే ఆదివారం మీరు చెప్పినట్లుగా వస్తాను" అని ఫోన్ పెట్టేసింది పరిమళ. రాంబాబు కూడా ఫోన్ పెట్టేసి రివ్వున బయటికి పరుగెత్తి మోహనరావు దగ్గరకు చేరుకున్నాడు

"నేననుకున్నంత అమాయకుడివేం కాదు నువ్వు! గట్టి పిండానివే! నీ వాలకం చూస్తుంటే ఫోన్లో శోభనం గురించి కూడా మాట్లాడుతావని అనిపించి దూరంగా వచ్చి నిలుచున్నాను!" రాంబాబు చెయ్యి అభినందన పూర్వకంగా నొక్కి అన్నాడు మోహనరావు.




సెక్రెటరీ: మాజీ క్రికెటర్లని మీ బాడీ గార్డులుగా నియమించమని మీరు ఎందుకంటున్నారో అర్థం కావటం లేదు...

మంత్రి: స్టేజిపైకి చెప్పులు విసిర్తే, నడపుగా క్యాచ్ పట్టుకుంటారని.

— యస్.కె. మౌలాలి, నంద్యాల.



## స్టాలన్ పాత్ర

సిల్వెస్టర్ స్టాలిన్ నటించిన రాకీ, రేంబో పాత్రలంటే నాకిష్టం. అవకాశం ఉంటే అటువంటి పాత్ర లభిస్తే హిందీలో చెయ్యాలని ఉంది. కేవలం స్టాలిన్‌కి ఆ పాత్రలలో పేరువచ్చిందంటే అతని కండలు, ఆ చిత్రంలోని హింసా మాత్రమే కాదు. అతని హావభావాలు, ఉద్రేక పూరితమైన అతని నటన కారణం అంటున్నాడు గోవిందా.

రాంబాబు సిగ్గుతో మెలికలు తిరగాడు.

"ఇదంతా నీ చలనే బ్రదర్!" సిన్సియర్‌గా అన్నాడు.

"ఎనీహౌ కంగ్రాట్యులేషన్స్! కాబోయే శ్రీమతితో ప్రణయరథాన్ని అధిరోహించటానికి రంగం సిద్ధం చేసుకున్నావు. విష్ యూ గుడ్ లక్ అండ్ గుడ్ నైట్!" అని చెప్పి రాంబాబు దగ్గర శలవు తీసుకొని వెళ్లిపోయాడు మోహనరావు.

రాంబాబుకి ఆకాశంలో తేలిపోతున్నట్లుగా వుంది. ఇందాక కలలో పరిమళతో తాను అనుభవించిన సుఖాల అనుభూతితో పరవశించిన అతని మనస్సు, రాబోయే ఆదివారాన్ని, ఆ రోజు పరిమళతో తను గడపబోయే విధానాన్ని వూహించుకుంటూ వుంటే మరింత తన్మయత్వంతో పులకించింది.

★ ★ ★ ● ● ● ★ ●

రాంబాబు కలలుగన్న ఆదివారం రానే వచ్చింది. తన కొలీగ్ ఒకతన్ని అడిగి స్కూటర్ తీసుకొని ఎనిమిదింటికల్లా మోనర్ మార్కెట్ దగ్గరకు చేరుకున్నాడు. పరిమళను తను రమ్మన్నది తొమ్మిదింటికే అయినా, అంత సేపు ఆగటం అతనికి సాధ్యం కాలేదు. పరిమళ కోసం ఎదురుగా చూస్తూ మెయిన్ గేటు దగ్గర నిలుచున్నాడు.

'పరిమళతో కలిసి ఎక్కడెక్కడికి వెళ్ళాలి? ముందుగా బిర్లామందిర్‌కి వెళ్ళి జంటగా వెంకటేశ్వర స్వామి దర్శించుకొని ఆశీసులు అందుకోవాలి. పరిమళకు ప్లానిటోరియం చూపించాలి. ఇందిరా పార్కులో కాసేపు కబుర్లు చెప్పుకుని మధ్యాహ్నం భోజనానికి కామత్‌కు వెళ్ళాలి. ఆ తర్వాత మ్యాట్నీషో చూసి సాయంత్రం టాంక్‌బండ్ మీద చెట్టాపట్టాలేసుకొని నడవాలి. ఆ తర్వాత...'' ఆలోచనల్లో దీర్ఘంగా మునిగిపోయిన రాంబాబు పరిమళ రాకను గుర్తించలేదు.

"గుడ్ మార్నింగ్! నిలుచునే నిద్రపోతున్నారా లేక వూహాలోకాల్లో విహారాలు చేస్తున్నారా?'' నవ్వుతూ అడిగింది పరిమళ.

రాంబాబు తేరుకొని సిగ్గు పడ్డాడు. తన ముందు నిల్చుని వున్న పరిమళను తదేకంగా చూశాడు. చాలా అందంగా వుంది పరిమళ. ఆ రోజు పెళ్లి చూపుల్లో పట్టు చీరతో, ఒంటినిండా నగలతో కనిపించింది. ఇప్పుడు అందుకు భిన్నంగా ఆకు పచ్చ రంగు కాటన్ చీర, మెడలో ఒంటిపేట గొలుసుతో వుంది. అయినా ఆమె రూపం ముగ్ధమనోహరంగా వుంది.

అతను తన వంక తదేకంగా చూస్తూ వుండటంతో అందంగా సిగ్గు పడింది పరిమళ.

"ఇలా చూస్తూనే నిలుచుంటారా ఏమిటి మహాను భావా?'' చిరుకోపం ప్రదర్శిస్తూ అడిగింది. రాంబాబు స్కూటర్ స్టాండ్ తీసి స్టార్ట్ చేశాడు.

"ఎక్కు. బిర్లామందిర్ వెళదాం'' అన్నాడు.

"అమ్మో! నాకు భయం! కళ్లు పెద్దవి చేసి అన్నది పరిమళ.

"అలా అంటే ఎలా? సిటీ బస్సుల్లో నువ్వెక్కడ కష్టపడిపోతావో అని ప్రేమతో స్కూటర్ తెచ్చాను మరి'' అన్నాడు.

"ఆడపిల్లని స్కూటర్ వెనక ఎక్కించుకోవాలని ఆశపడేవాళ్లలో ఏదో స్వార్థం వుంటుందని ఎక్కడో చదివాను సుమా!'' ముసిముసిగా నవ్వుతూ పలికి స్కూటర్ ఎక్కి కూర్చుని అతని భుజం మీద చెయ్యి వేసింది పరిమళ. ఆమె మాటల్లోని భావం అర్థమయింది రాంబాబుకి. నవ్వుకుంటూ స్కూటర్‌ని బిర్లామందిర్ వైపు నడపసాగాడు.

గంటలు క్షణాల్లాగ గడిచిపోవటం అంటే ఏమిటో అర్థం కాసాగింది రాంబాబుకి పరిమళ సమక్షంలో. ఆమె రూపం, మాటలు, చలాకీతనం అతడిని వుక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పరిమళ తనకు 'కాబోయే శ్రీమతి' అనే వూహ అతడి మనసును మైకంలో ముంచెత్తుతూ వుంది.

"మా రూంకి వెళదామా?'' టాంక్‌బండ్ మీద నడుస్తూ అడిగాడు రాంబాబు. పరిమళ చేయి అతని చేతిలో వుంది.

"ఉదయం తొమ్మిదింటి నుంచీ సాయంత్రం ఏడింటి వరకు కలిసే తిరుగుతున్నాం. ఇంకా రూంకి ఎందుకు చెప్పండి'' సుతారంగా తిరస్కరించింది పరిమళ.

రాత్రి ఎనిమిదింటికి ఆమెను హాస్టల్ మెయిన్ గేటు దగ్గర దింపాడు రాంబాబు. అతని ముఖంలో దిగులు గూడు కట్టుకొని వుంది.

పరిమళ ఆ విషయం గమనించింది.

"మనమేదో శాశ్వతంగా విడిపోతున్నట్లు ఈ విచారం ఎందుకండీ? ఇక నుండీ ప్రతి ఆదివారం కలుస్తూనే వుంటాం కదా!'' అన్నది అతని చేతిపై చెయ్యి వేసి

అతికష్టం మీద ఆమెను వదిలివచ్చాడు రాంబాబు!

కాలచక్రంలో ఆరు నెలలు సునాయాసంగా గడిచిపోయాయి. ప్రతి ఆదివారం పరిమళతో కలిసి ఆనందంగా విహరిస్తున్నాడు రాంబాబు. పరిమళ అందాన్ని చూస్తూ నిగ్రహించుకోవటం ఒక్కోసారి కష్టం అనిపించినా మనసుకు కళ్లాలు బిగించక తప్పటం లేదు. పరిమళ చాలా జాగ్రత్త వహించేది. ఎంత చనువుగా, అల్లరిగా వుంటుందో అతని మనసులోని భావాలు గ్రహించినప్పుడు మాత్రం అంత దూరంగా వుండేది.

రాంబాబు బలవంతం మీద ఒక ఆదివారం అతని రూంకి వచ్చింది పరిమళ!

రాంబాబు మనస్సులో ఇన్నాళ్ళూ గూడు కట్టుకున్న కోరికలకు స్వేచ్ఛ లభించినట్లు అనిపించింది. తలుపులు దగ్గరగా వేసి, ఆమె భుజం చుట్టూ చేతులు వేసి తన గుండెలకు హత్తుకున్నాడు. కాదనలేక పోతున్నది పరిమళ!

ఆమె మనసులో భావాల సంఘర్షణ చెలరేగుతున్నది.

అతని చేష్టలు ఆమె తనువులో ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. అతడు తన పట్ల ప్రదర్శిస్తున్న అనురాగం ఒకవైపు, అతడు తనకు కాబోయే భర్త అనే భావం మరొక వైపు ఆమె మనసును బలహీనం చేస్తుండగా ఆర్తిగా అతన్ని అల్లుకుపోయింది.

"పరిమళా! ఐ లవ్ యూ!'' తన్మయత్వంతో పలికాడు రాంబాబు. అతని పెదాలు ఆమె బుగ్గలను ముద్దాడుతూ అధరాలను అందుకునే ప్రయత్నం చేస్తున్నాయి. తియ్యని అనుభూతితో తనువంతా వింత పులకింతకు గురవుతుండగా అతన్ని వారించే ప్రయత్నం చేయలేకపోతున్నది పరిమళ. అతని చేతులు ఆమె శరీరంలో ఎక్కడెక్కడో స్పృశిస్తున్నాయి. ఆమెను అలాగే పొదివి పట్టుకొని మంచం దగ్గరకు తీసుకెళ్లాడు రాంబాబు.

ఈ కొద్ది క్షణాల కాలంలో పరిమళ మనసులో వివేకం మేల్కొంది. సంస్కారం గుర్తుకు వచ్చింది తనను తాను నిగ్రహించుకోగలిగింది..

"రాంబాబూ! వద్దు ప్లీజ్!'' అన్నది వేడుకోలుగా.

"ఏం? భయమా లేక అపనమ్మకమా?'' అడిగాడు రాంబాబు.

అతన్నుండి విడిపించుకొని దూరంగా జరిగి కూర్చుంది పరిమళ. అతని రెండు చేతులను తన

చేతుల్లోకి తీసుకొని ఆప్యాయంగా చుంబించింది.

"ఆ రెండూ కాదు రాంబాబూ! ఈ మధురమైన అనుభవాన్ని, అనుభూతిని పెళ్ళయిన తొలి రాత్రికి పదిలంగా దాచుకోవాలని నా ఆశ. ఇప్పుడు మనం కలిశామనుకో, ఇక పెళ్ళయేంత వరకు కూడా అవకాశం దొరికినప్పుడల్లా కలుస్తూనే వుంటాం. శరీర ధర్మం అది. మన పెళ్ళయ్యాక తొలిరాత్రి చాలా చప్పగా, రసహీనంగా వుంటుంది. కేవలం అవసరంగానో, అలవాటుగానో ఏకం అవుతామే తప్ప ఒక అపూర్వ అనుభూతిని ఆ రాత్రి ఆస్వాదించటంలో విఫలమవుతాం. అగ్నిసాక్షిగా నువ్వు నా మెడలో మూడు ముళ్ళు వేసి, ఆ పవిత్ర సూత్రాలు నా గుండెలపై మెదులుతూ వుంటే "రాంబాబు నా వాడు" అనే భావనతో మనసు, తనువు నిండినప్పుడు ఇన్నేళ్ళూ దాచుకున్న అందాలని, యవ్వనాన్ని సగర్వంగా, సంతృప్తిగా నీకు అర్పించగలను. భయం భయంగా, తప్పు చేస్తున్నామనే గిల్టీ కాన్షస్‌తో ఇప్పుడు నీ కోరికకు అంగీకరించినా మనస్ఫూర్తిగా నీకు సహకరించలేను. సంతృప్తిని ఇవ్వలేను. కాదు కూడదు అంటే నీ ఇష్టం" అన్నది అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ.


రాంబాబు ఆశ్చర్యంగా ఆమెను చూస్తూ వుండిపోయాడు. చాలా విచిత్రంగా అతని వుద్రేకం ఒక్కసారిగా చల్లబడిపోయింది. అతని కళ్ళల్లో వాంఛ లేదు. శరీరంలో వేడి లేదు. పరిమళ మాటలు అతని మనసుకు ఎంతో నచ్చాయి.

"ఎంత సంస్కారవంతమైన అవగాహన! ఎం తటి వివేకం! పరిమళ చెప్పినట్లు భయం భయంగా ఇలా కలవడం కంటె ఆనందంగా, స్వేచ్ఛగా తొలిరేయి కలుసుకోవడంలోనే ఎంతో సంతృప్తి వుంది, సంతోషంగా వుంది."

మనఃపూర్తిగా అనుకున్నాడు రాంబాబు!

"పరిమళా! యు ఆర్ గ్రేట్ అండ్ వైజ్!" అంటూ ఆమె తలను తన గుండెలకు ఆనించుకొని ఆమె నుదుటిపై అనురాగంతో చుంబించాడు రాంబాబు!

కిలకిలా నవ్వింది కాబోయే శ్రీమతి!



### ముందుచూపు

"బ్రీఫ్ కేస్‌లో ఒక జత బట్టలు సర్దివ్వు. వచ్చేటపుడు వేసుకుంటాను" భార్యతో చెప్పాడు నిదానందం.

"ఎక్కడికెళ్తున్నారు?"


"పేకాటకు" తాపీగా చెప్పాడు.

— డి.కె. చదువులబాబు.

# అద్భుత ప్రపంచం

## గాలిమగాళ్ళ వ్యాపారం

ఈ రోజుల్లో స్త్రీలు ముందంజ వెయ్యని రంగం లేదు. రకరకాల సాంకేతిక వృత్తుల దగ్గర్నించి, సాహసభరితమైన కుస్తీపోటీల వరకూ వారు ప్రవేశించని రంగంలేదు.



కానీ శారీరక రీత్యా స్త్రీకి కొన్ని యిబ్బందులున్నాయి. ప్రకృతి సహజమైన కొన్ని యిబ్బందులున్నాయి.

కేటీ గ్రేవ్స్ అన్న అమెరికన్ యువతికి ఒక రాత్రి అలాంటి యిబ్బందే ఎదురైంది. మిత్రులింటిలో పార్టీకి వెళ్ళి యింటికి తిరిగివస్తోంది కేటీ. రాత్రి పదకొండైంది. సబర్బ్ ఏరియా. నిర్జనంగా వున్న రోడ్డుమీద కారులో ఒంటరిగా డ్రైవ్ చేసుకుంటూ ప్రయాణిస్తున్న కేటీకి గుమ్మత్తైన భయం ఆవరించింది.

"ఇంత రాత్రిలో ఒంటరి ఆడదాన్ని... సవ్యంగా యిల్లు చేరలేకపోతే... కారు పాడైతే... యిలా సాగిన ఆమె భయాలు రకరకాల ఊహలుగా మారాయి.

'కారు ఆగిపోతే కిందకి దిగాలి... అందరికంటా పడుతుంది. తను ఒంటరిగా వుంది. ఏ యిద్దరో, ముగ్గురో మగాళ్ళు తనని చుట్టుముడితే...' భయంతో ఒళ్ళు గగుర్పొడిచింది కేటీకి.

నిజానికి కేటీకి అలాంటి ప్రమాదమేం జరగలేదు. సురక్షితంగానే యిల్లు చేరింది. ఇల్లు చేరినా ఆమెని ఆ భయం వదల్లేదు. ఆ భయంలోంచి ఆమెకి వో చక్కటి ఆలోచన వచ్చింది.

గార్మెంట్స్ (దుస్తుల) వ్యాపారం చేసే కేటీ ఒక గాలి మనిషిని తయారుచేసింది. ఎయిర్ పిల్లోలా గాలి ఊదితే ఆ ఆకారం ఒక మగాడి బొమ్మలా తయారవుతుంది. ఆ బొమ్మకి గడ్డం, నెత్తికి టోపీ యివన్నీ అమర్చింది.

రాత్రిళ్ళు డ్రైవర్ సీట్లో పక్కసీట్లో యీ బొమ్మను కూచోపెట్టి, టోపీ పెడితే నిజంగా ముందుసీట్లో మరో మనిషి ఉన్నట్లే వుంటుంది.

ముందు సీట్లో లైటు విషయంలో కొంచం జాగ్రత్తపడి, కొద్దిగా చీకటిగా వుండేలా చూస్తే కారులో ఒంటరిగా వున్న ఆడది ఎవరో మగతోడులో ప్రయాణం చేస్తున్న భ్రమ కలుగుతుంది.

అది కేవలం గాలి బొమ్మే అయినా గాని మూత తీస్తే గాలి పోతుందని తెలిసినా యిలాంటి బొమ్మ రాత్రి ప్రయాణాలలో ఆడవాళ్ళకి గొప్ప ధైర్యం అంటుంది కేటీ. అంతేకాదు పరాయి మగాళ్ళలా యీ బొమ్మ కాళ్ళూ, చేతులు అనవసరమైన చోటమనని తగిలించి యిబ్బంది పెట్టదు. ఎందుకంటే యీ గాలి మనిషి అసలు కాళ్ళు చేతులు డిజైన్ చెయ్యలేదు.

కేటీకి యీ బొమ్మ ద్వారా తన ప్రయోజన సిద్ధించటమే కాదు, కొత్తరకం వ్యాపారానికి నాంది పలికింది.

కేటీలాగే రాత్రిళ్ళు భయపడే ఆడపిల్లలు చాలామంది వున్నారన్న వాస్తవం త్వరలోనే తెలిసొచ్చింది. ఇలాంటి గాలిబొమ్మల ధర పదివేల డాలర్లు పెట్టింది కేటీ. అంటే మనం ప్రయాణాలలో కొనుక్కునే ఎయిర్ పి[illegible] అంత చవక.

కేటీ తయారుచేస్తున్న యీ గాలి మగాళ్ళ[illegible] విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఈ కొత్త వ్యాపారం ద్వారా కొద్ది సంవత్సరాలలోనే లక్షలు ఆర్జించింది కేటీ.

—రాషి